ఆర్థిక బకాయిలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సి ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు దశలవారీ పోరాట కార్యాచరణ చేపడుతున్నామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జయకర్, ఎ.షరీఫ్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జయకర్ మాట్లాడారు. సుమారు 18వేల కోట్లు వివిధ రకాల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వివిధ సమావేశాల్లో ప్రభుత్వం సెప్టెంబర్‌లోపు అన్ని బకాయిలూ చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాని నేటికీ నెరవేర్చలేదన్నారు. ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈ నెల 27న జిల్లాలోని డివిజన్, తాలూకా కేంద్రాల్లో నిరసనలు చేపడుతున్నామన్నారు. వీటిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

ప్రయాణికులకు ఛార్జీల వాత

ఊపందుకున్న ఆన్‌లైన్ రిజర్వేషన్‌లు
టికెట్ల ధరలు పెంచేసిన ప్రయివేటు ఆపరేటర్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

క్రిస్మస్, సంక్రాంతి పండుగ రద్దీ ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతుంది. ప్రయివేటు ట్రావెల్స్ బస్సు యాజమాన్యాలు ప్రజల ప్రయాణ అవసరాలను అవకాశంగా తీసుకొని యథేచ్ఛగా నిలువు దోపిడీ చేస్తున్నాయి. ఉపాధి కోసం ఇతర పట్టణాల్లో స్థిరపడిన జిల్లా వాసులు పండుగల నేపథ్యంలో తిరిగి స్వస్థలాలకు రావడం పరిపాటి. పండుగల సీజన్ కావడంతో ఆన్‌లైన్ రిజర్వేషన్‌లు ఊపందుకున్నాయి. ఇప్పటికే రైళ్ల రిజర్వేషన్స్ ఖాళీలు లేవు. ఆర్‌టిసి రిజర్వేషన్లు ఇప్పటికే భర్తీ అయిపోయాయి. అదనంగా బస్సులు కేటాయిస్తే జనవరి మొదటి వారంలో ఆన్‌లైన్‌లో మరోసారి రిజర్వేషన్ చేయించుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయివేటు బస్సుల్లో రిజర్వేషన్ల కోసం ప్రయాణికులు ప్రయివేటు ఆపరేటర్లను ఆశ్రయిస్తున్నారు.

జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సుమారు 80 వరకూ ప్రయివేటు ఆపరేటర్లు ఉన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు తదితర ముఖ్యపట్టణాలకు బస్సుల రాకపోకలకు టికెట్లను విక్రయిస్తుంటారు. ఈ బస్సులన్నీ కాంట్రాక్టు క్యారేజీ కావడంతో ఫిక్స్‌డ్ ఛార్జీల నిబంధనలు వర్తించవు. దీంతో డిమాండ్ ఆధారంగా ఆపరేటర్లు ధరలు పెంచేశారు. ప్రయివేటు బస్సుల ఆపరేటర్లపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రయాణికుల జేబులకు చిల్లు పడుతుంది. జనవరి 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ రిజర్వేషన్‌ల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం - కాకినాడలకు సాధారణ ఛార్జీలు రూ.750 కాగా ప్రస్తుతం రూ.1,500కు చేరాయి. స్లీపర్ రూ.1000 నుంచి ఒక్కసారిగా రూ.2వేలకు చేరింది. ఎసి స్లీపర్ రూ.3వేల నుంచి రూ.4500 పైగా ఉంది. రాజమహేంద్రవరం నుంచి విజయవాడకి ఆర్‌టిసి ఛార్జి రూ.350 కాగా ప్రయివేటు బస్సులకు రూ.1000 చెల్లించాల్సి వస్తుంది. రాజమహేంద్రవరం నుంచి విశాఖ పట్టణానికి ఆర్‌టిసి ఛార్జీలు రూ.440 కాగా ప్రయివేటు ట్రావెల్స్ రూ.1,500 వసూలు చేస్తున్నాయి. ఒక్కొక్క టికెట్టు ధరకు అదనంగా మూడు రెట్లు వసూలు జరగడంతో ఒక కుటుంబంపై రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు భారం పడుతుంది. ఎసి స్లీపర్ బస్సులకు రూ.10వేల వరకూ అదనపు భారం పడుతోంది. ఛార్జీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్‌టిసి సర్వీసులపై ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎసి స్లీపర్ రిజర్వేషన్‌కు రూ.3,500

ఎసి స్లీపర్ ఒకొక్క టికెట్టుకు రూ.3,500 డిమాండ్ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ టికెట్టు ధర రూ.2,200 మాత్రమే. ఒక్కసారిగా రూ.1300 పెంచారు. జనవరి 12వ తేదీన మా కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి టికెట్లు బుక్ చేశాను. మరో నాలుగు రోజులు ఆగితే టికెట్లు దొరకవని హెచ్చరించటంతో అధిక ధర అయినప్పటికీ కొనుగోలు చేయక తప్పలేదు. నాలుగు టికెట్లపై రూ.5,200 భారం పడింది.

-కె.రామరావు ఆర్యాపురం విశ్రాంత ఉద్యోగి

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం..

ప్రయాణికులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ప్రతి ఏటా జనవరిలో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. అధిక ఛార్జీలు వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకంటాం.. కాంట్రాక్టు క్యారేజ్ కావడంతో ఫిక్స్‌డ్ ఛార్జీలు ఉండవు. డిమాండ్ నేపథ్యంలో అసాధారణంగా వసూలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. గతానికి ప్రస్తుత ఛార్జీలను పోల్చుతూ ప్రయాణికులు రాత పూర్వక ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

- కృష్ణారావు రవాణా శాఖ అధికారి తూర్పుగోదావరి జిల్లా

మహాసభ వేదిక

నేడు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ

కాకినాడలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈ నెల 27, 28, 29 తేదీల్లో స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభలకు కాకినాడ ముస్తాబైంది. సభలు జరగనున్న ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ ప్రాంగణంగా నామకరణం చేశారు.

మహాసభల సందర్భంగా నగరంలోని పలు కూడళ్లలో ఎస్‌ఎఫ్‌ఐ జెండాలు, బ్యానర్లు, తోరణాలతో అలంకరించారు. మెయిన్ రహదారుల వెంబడి హోర్డింగులు ఏర్పాటు చేశారు. వాల్ పెయింటింగ్స్ ద్వారా ప్రచారం చేపట్టారు. ఇలా మహాసభలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. 26 జిల్లాల నుంచి 500 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొని విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. మొదటిరోజు బుధవారం ఉదయం 10 గంటలకు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించి రాష్ట్ర మహాసభలను ప్రారంభిస్తారు. అనంతరం అమర వీరులైన అల్లూరి సీతారామరాజు, ధీరజ్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంఎల్‌సి షేక్ సాబ్జి, మల్లు స్వరాజ్యం తదితరుల అమరులకు నివాళులు అర్పిస్తారు. అనంతరం 24వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడు జెఎన్‌టియుకె విసి ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాద్ రాజు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావులు ప్రారంభ సభలో ప్రసంగిస్తారు. పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం ముఖ్య వక్తగా మాట్లాడతారు. అనంతరం రాష్ట్రంలో వివిధ సందర్భాల్లో జరిగిన విద్యార్థి ఉద్యమాలపై రాష్ట్ర కార్యదర్శి నివేదిక ప్రవేశపెడతారు. అన్ని జిల్లాల వారీగా ప్రతినిధులు గ్రూపు చర్చల్లో పాల్గొంటారు.

రెండో రోజు విద్యార్థులు, గిరిజనులు, సోషల్ మీడియా, సంక్షేమ హాస్టళ్లు, కేంద్రీకరించిన కళాశాలలు, కమిటీలు వంటి రంగాల వారీగా మహాసభల్లో చర్చలు జరుగుతాయి. ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ముఖ్య వక్తగా పాల్గొంటారు. మూడో రోజు భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడంతో బాటు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఆనంద భారతి గ్రౌండ్ నుంచి మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్ వరకు విద్యార్థి కవాతు, 5 వేల మందితో భారీ ప్రదర్శన జరగనుంది. ఈ సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర, అఖిలభారత నాయకులు విద్యారంగ సమస్యలపై మాట్లాడతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వివరిస్తారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల కలిగే నష్టాలపై మాట్లాడతారు.

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాడ్స్‌ను భద్ర పరిచిన గొడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆమె మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు ఈ తనిఖీలు చేశమన్నారు. పూర్తి భద్రత, సిసి కెమెరాల నిఘా మధ్య వీటిని భద్రపరిచామన్నారు. మూడు షిఫ్ట్‌ల్లో పోలీసులు పహరా కాస్తున్నారన్నారు. ఇప్పటికే బెల్ సాంకేతిక నిపుణుల ద్వారా జిల్లాకు కేటాయించిన 5,971 బ్యాలెట్ యూనిట్స్, 5,463 కంట్రోల్ యూనిట్స్, వివిపాట్ యూనిట్స్ 4,927లను సాంకేతికంగా తనిఖీ చేశారన్నారు. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక అందించామన్నారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, అర్బన్ తహశీల్దార్ సుస్వాగతం, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

ఇవిఎంలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ మాధవీలత

దీక్షా శిబిరంలో ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

7వ రోజుకు ఎస్ఎస్‌ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరింది. డిఇఒ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. ఖాళీ ప్లేటలను గరిటెలతో వాయిస్తూ నిరసన తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడి డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే తాము కోరుతున్నామన్నారు. వైసిపి అధికారంలోకొచ్చి నాలుగున్నర ఏళ్లుగా తమకు ఎలాంటి హామీని నెరవేర్చలేదన్నారు. కనీస వేతనం చెల్లించాలని, రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లనె నెరవేర్చే వరకూ నిరవధిక సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు ఆదిరెడ్డి వాసు మద్దతు తెలిపారు. ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలలన్నారు. ఎస్ఎస్‌ఎ ఉద్యోగుల సమస్యలను తమ పార్టీ అధిష్టానానికి తెలియ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రఘునాథ్, డి.వంశీకృష్ణంరాజు, పి.దుర్గాప్రసాద్, వెంకట్, ప్రవీణ్, మోహిని, రేఖ, మహేశ్వరి, వాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కంచాలు మోగిస్తూ నిరసన

15వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. **రాజమహేంద్రవరం** సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగింది. కంచాలు మోగిస్తూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీరాణి, మాట్లాడారు. అంగన్‌వాడీలను రోడ్డుపాలు చేసిన జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాజమండ్రి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కె.శారద, సునీత మాట్లాడారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటివరకు పోరాటం శాంతియుతంగా సాగిందని ఇకపై పోరాటాలు ఉధృతం అవుతాయన్నారు. వీరికి పిఎసిఎస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కెవివి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కెవివి. సత్యనారాయణ, ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కోశాధికారులు కె.అన్నామణి, ఎం.వెంకటలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఇపిఎఫ్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రామలక్ష్మి, శేషారత్నం, మరియమ్మ, మున్ని, రాణి, శ్రీదేవి వసంత పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఈ సమ్మెలో భాగంగా ఖాళీ కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మీకుమారి, ఎస్.రంగనాయకమ్మ, ఎం.జానకి, ప్రసన్నకుమారి, విజయకుమారి పాల్గొన్నారు. **చాగల్లులో** సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోచమ్మ మద్దతు తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మికి వినతిపత్రం అందించారు. సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు పెంచాలన్నారు. ఐసిడిఎస్‌కి నిధులు మంజూరు చేసి బలోపేతం చేయాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.విజయకుమారి, కె.లక్ష్మి, కె.దమయంతి, ఎ.శ్రీదేవి, ఎస్.అరుణ కుమారి పాల్గొన్నారు. **గోకవరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **నల్లజర్లలో** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు కంచాలు వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు హాజరై మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీలకు విశ్వబ్రాహ్మణ సంఘం మండల కార్యదర్శి, కార్పెంటరీ యూనియన్ మండల ఉపాధ్యక్షులు బల్లంకి చిట్టిబాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.విమల, ఎస్.శివకుమారి, పి.రాజేశ్వరి, పి.జగదీశ్వరి, ఐ.రామలక్ష్మి, దుర్గాంబికా, కె.కనకదుర్గ పాల్గొన్నారు. **కొవ్వూరు** ఆర్‌డిఒ కార్యాలయం వద్ద కంచాలను మోగిస్తూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు మాట్లాడారు. అంగన్‌వాడీల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్‌విఎల్.పుష్పవతి బి.పద్మజ, ఎ.నరసమాంబ, వి.శ్రీదేవి, ఎన్.శాంతకుమారి డి.అమరావతి, ఎంజిఎం మహాలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, పట్టణ పౌర సమాఖ్య నాయకులు పడాల గంగాధరం దగ్గు రాధాకృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు పి.నాగేశ్వరరావు, సిహెచ్.రమేష్ మద్దతు తెలిపారు. **తాళ్లపూడి** తహశీల్దార్ కార్యాలయం వద్ద కంచాలను మోగించారు. నాయకులు ఆర్.జ్యోతి తదితరులు మాట్లాడారు. హామీలను అమలు చేసేవరకూ సమ్మెను కొనసాగిస్తామన్నారు. అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **దేవరపల్లిలో** యూనియన్ నాయకులు టిపి.లక్ష్మి ఆధ్వర్యంలో కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. అంగన్‌వాడీ ఆయన సుగుణ మృతికి నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.రత్నాజీ, ఎ.పద్మకామేశ్వరి, కె.గంగాభవాని, కె.బలుసుకుమారి, పి.కాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద కోరుకొండ సెక్టార్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో కంచానలు మోగిస్తూ సమ్మెలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ ఆయా సుగుణ మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ సెక్టార్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, మండల అధ్యక్షులు సిహెచ్.సువర్ణ, సెక్టార్ లీడర్లు సుభాషిణి, ఉమాదేవి, ప్రశాంతి, వెంకటలక్ష్మి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురంలో** యూనియన్ మండల అధ్యక్షులు రామలక్ష్మి ఆధ్వర్యంలో కంచాలు మోగించి నిరసన తెలిపారు.

కొవ్వూరులో...

రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన

మద్దతుగా ఆశాల ర్యాలీ

రాజమహేంద్రవరం : అంగన్‌వాడీలకు మద్దతుగా ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ఆశావర్కర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ సమ్మె శిబిరానికి విచ్చేసి మద్దతుగా శిబిరంలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.అన్నామణి, జిల్లా కోశాధికారి ఎం.వెంకటలక్ష్మి మాట్లాడారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. చట్టాలను అతిక్రమించిన వారిని శిక్షించాల్సిన ప్రభుత్వమే స్కీం వర్కర్లకు ద్రోహం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వెంటనే అంగన్‌వాడీలతో చర్చలు జరిపి సమస్యను పరిస్కరించాలన్నారు. దేవరపల్లిలో ఆశావర్కర్స్ యూనియన నాయకులు ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఆశాలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరా ఇందిరా, షేక్ హసీనా, టి.ప్రమీల, డి.చంద్రావతి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెలోకి దిగారు. సమ్మెలో భాగంగా కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు మాట్లాడారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తాము అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని ఎన్నికల వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పైబడినా నేటికీ హామీని అమలు చేయలేదన్నారు. సమాన పనికి సమాన వేతనంతో ఇవ్వట్లేదన్నారు. మున్సిపల్ రంగంలోని ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్, పబ్లిక్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న చెత్త తరలించే వాహన డ్రైవర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, మలేరియా విభాగం, పార్కుల్లో పనిచేసే కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ అందట్లేదన్నారు. జిఒ 38ను సవరించి కార్మిక శాఖ ప్రతిపాదన మేరకు వాటర్ సప్లై, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కార్మికులు, డ్రైవర్లకు కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జీతాలు చెల్లించట్లేదన్నారు. సర్టిఫికెట్స్ లేవనే సాకుతో ఇంజినీరింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలన్నారు. స్కిల్డ్, సెమీస్కిల్డ్ వర్కర్లకు, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలన్నారు. విలీన గ్రామాలు, కరోనా సమయంలో కొత్తగా తీసుకున్న కార్మికులకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు, హెల్త్ అలవెన్స్ అందించాలన్నారు. సిబ్బంది సంఖ్య పెంపు, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన వారి బిడ్డలకు ఉద్యోగాలు, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి సరెండర్ లీవులు, సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తూ వస్తుందన్నారు. 2022 జూలై లో ఐదు రోజులు సమ్మె చేసినా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. కార్మికుల సమ్మెకు ప్రజలు సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్న, అప్పారావు, ఎం.సుధీర్, మీసాల కిషోర్, మీసాల ప్రేమ్, వడ్డాది శ్యామ్, పూజారి వాసు, కారంకి ప్రసాద్, భూపతి, రవీంద్ర, మీసాల జ్యోతి, కళ్యాణ్ రాజేష్, ఎం.శకుంతల తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

ఇటీవల నల్లజర్లలో సంభవించిన అగ్ని ప్రమాదంలో తమ సర్వస్వాన్ని కోల్పోయిన ఆరు పేద కుటుంబాలకు పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ, నల్లజర్ల మీనార్ మసీద్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు రూ.15 వేల విలువైన నిత్యావసర సామగ్రిని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు మాట్లాడారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి పార్డ్ ఇండియా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. మీనార్ మసీద్ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దానిలో భాగంగా ఆపదలో ఉన్నవారికి ముస్లిం యువత అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి జ్యోతి, నాయకులు సుబ్బారావు, పార్డ్ ఇండియా నల్లజర్ల మండల అధ్యక్షులు షేక్ ఇలియాస్ షరీఫ్, పార్డ్ ఇండియా ఎడ్యుకేషన్ వింగ్ చైర్మన్ బొందల .శ్రీనివాసరావు, పి.శ్రీను. షేక్ సర్దార్ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

నేరాలు ఘోరాలు

ఘటనా ప్రాంతంలో యువకుల మృతదేహాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని జె.కొత్తూరులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట నుంచి రాజపూడి వెళుతుండగా రాజపూడి గ్రామానికి చెందిన కోన సత్తిబాబు (36), గోకవరం నుంచి జగ్గంపేట వస్తున్న కర్రి రాజకుమార్ రెడ్డి (21) ఎదురెదురుగా బైకులతో బలంగా ఢీ కొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. సత్తిబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా, రాజ్ కుమార్‌కు వివాహం కావాల్సి ఉంది. మృతదేహాలను పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీచ్ రోడ్డులో కారు బోల్తా..

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

బీచ్ రోడ్డులో మంగళవారం ఒక కారు బోల్తా పడిన సంఘటనలో పలువురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పిఠాపురానికి చెందిన ఒక కుటుంబం యు.కొత్తపల్లి మండలం కొండెవరం బంధువుల ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బీచ్‌కు వెళ్లారు. ఉప్పాడ సుబ్బంపేట బీచ్ రోడ్డు సమీపంలో కారు రాళ్ల గుట్టను ఢీకొని ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికులు పరుగు పరుగున అక్కడికి చేరుకుని కారులో ఉన్న మహిళ, చిన్నారితో పాటు ఇద్దరు సురక్షితంగా బయటికి తీశారు. వారిని వేరే వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని యల్లమిల్లి గ్రామ శివారులో విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన బొట్ల వీరబాబు (33) యువకుడు గ్రామ శివారులో మృతి చెంది ఉండడంతో చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ వై.గణేష్‌కుమార్ చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

పసికందు హత్య కేసులో యావజ్జీవం

ప్రజాశక్తి - సీతానగరం

15 రోజుల పసికందు హత్య కేసులో నిందితులకు యావజ్జీవ శిక్ష విధిస్తూ 9వ అదనపు కోర్టు జడ్జి ఎ.ఎం.మాధురి తీర్పు ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020లో పసికందును బావిలో పడేసి హత్య చేశారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి కోరుకొండ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేశారు. గంధం కనకరత్నం, మలిరెడ్డి మహాలక్ష్మి, కాళ్ల సృజనలను నిందితులుగా గుర్తించారు. ఈ కేసులో ముగ్గురు నేరం చేసినట్లు రుజువైంది. ఈ కేసులో కనకరత్నం మృతి చెందింది. శిశువు అమ్మమ్మ మలిరెడ్డి మహాలక్ష్మి, శిశువు తల్లి కాళ్ల సృజనలకు యావజ్జీవ ఖైదు, రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కేసు దర్యాప్తులో ప్రస్తుత సిఐ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు, కోర్టు కానిస్టేబుల్ షరీఫ్ సాక్షాలను సకాలంలో కోర్టుకు అందించారు.

ధ్వంసం చేసిన మద్యం బాటిళ్ల వద్ద పోలీస్ అధికారులు

1,074 లీటర్ల మద్యం ధ్వంసం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

2019 ఏప్రిల్ నుంచి 2021 సెప్టెంబర్ మధ్యకాలంలో మండల పరిధిలో నమోదు చేసిన 57 కేసుల్లోస్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను మంగళవారం పోలీసులు ధ్వంసం చేశారు. ఎస్‌పి ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి, జిల్లా ఎస్ఇబ ఎస్. ఖాదర్ బాషా, అమలాపురం డిఎస్ పి ఎం.అంబికా ప్రసాద్, ఎస్ఇబ జి.గంగాధరరావు, స్థానిక ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, పోలీస్, ఎస్ఇబి, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసుల సమక్షంలో స్వాధీనం చేసుకున్న 6018 మద్యం బాటిళ్లను రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈమద్యం విలువ సుమారు రూ.8.50 లక్షలు ఉంటుందని డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు.

11 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-దేవరపల్లి

దేవరపల్లి మండలం యాదవోలులో ఎస్ఇబి సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా 11 మద్యం సీసాలను కలిగివున్న కూనాపం ఏడుకొండలు అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి.సుధ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు హాజరయ్యారు. **రాజమహేంద్రవరం** ఆర్ట్స్ కళాశాలల్లో ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపీ మార్గాని భరత్, కలెక్టర్ మాధవీలత వీటిని ప్రారంభించారు. జీతాయ, క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజల్లో క్రీడాసక్తి తద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారన్నారు. ఉమెన్ గ్రాండ్ మాస్టర్ చెస్ చాంపియన్ ప్రత్యూషను క్రీడాకారులకు కలెక్టర్ పరిచయం చేశారు. అందరూ ఇలా క్రీడల్లో రాణించాలన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో 511 సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లాలో 1,77,548 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, యోగ, టెన్నికాయిట్, మారథాన్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజులు పాటు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే.దినేష్‌కుమార్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, అడిషినల్ కమినర్ పిఎం.సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, ఎస్ఐ జి.పాండురంగారావు, అర్బడ్ డిఐ దిలీప్, జిల్లా స్పోర్ట్సు అధికారి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్‌లో** రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరం ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో హుకుంపేట వైసిపి కన్వీనర్లు పసలపూడి శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, చిర్రా గణేష్, హేమాది సుశీల, బీదం రాజు, ముద్దాల అను తదితరులు పాల్గొన్నారు. **రాజానగరం** మండలంలో దివాన్ చెరువు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వాలీబాల్, షటిల్ ఆడారు. వైసిపి ముండల కన్వీనర్ దూలం పెద్ద, గంగిశెట్టి సోమేశ్వరరావు, ఎం.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. **కొవ్వూరు** టౌన్ లోని ఇండోర్ స్టేడియం, కొవ్వూరు మడండలం వేములూరులోని పొట్రు సోమరాజు, వెంపాటి నారాయణ దయానంద ఆంగ్లో వేదిక్ స్కూల్‌లో, పశివేదల గ్రామంలో ఆలపాటి బుల్లి గురవయ్య జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో, తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. కొవ్వూరు ఆర్‌డిఒ అశుతోష్ శ్రీవాత్సవ, అసిస్టెంట్ కలెక్టర్, యశ్వంత్ రెడ్డితో, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **గోకవరంలో** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ ప్రారంభించారు. సర్పంచ్ కొమరం శ్రావణి, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, పాటి రాంబాబు, నరాలశెట్టి నరసయ్య, తోలేటి రాంప్రసాద్, డ్వామా పీడీ జగదాంబ, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలం పరిధిలో ఐదు రోజులు పాటు ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పాతూరు నిర్మలకుమారి తెలిపారు. **దేవరపల్లి** జిల్లా పరిషత్ పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు ప్రారంభించి మాట్లాడారు. ఎంపిపి కె.దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, సొసైటీ ప్రెసిడెంట్ కవల శ్రీను, వైసిపి నాయకులు, తహాశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఒ కృష్ణంరాజు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం పెద్దేవంలో క్రీడాపోటీలు హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించి మాట్లాడారు. జడ్‌పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎఎంసి వైస్ చైర్మన్ కొలిశెట్టి నాగేశ్వరరావు, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలం పాలంగిలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, పాలాటి శరత్, చివటంలో కొఠారు సత్యనారాయణ, ఎంపిటిసి వేముల వెంకటసత్యనారాయణ ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కడియం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం ఎంపిడిఒ కె.రత్నకుమారి అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర హాజరై మాట్లాడారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాలబాబు, మండల అధ్యక్షులు వై.సతీష్‌చంద్రస్టాలిన్, తహాశీల్దార్ సుజాత, ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గోపాలపురం** హై స్కూల్ గ్రౌండ్ లో ఆడదాం ఆంధ్ర పోటీలను ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత ప్రారంభించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. **సీతానగరం** మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభమయ్యాయి. పురుషోత్తపట్నంలో పంచాయతీ కార్యదర్శి మున్నిదీప్తి చైర్మన్‌గా క్రీడా పోటీలకు నాయకత్వం వహించి మొదటి రోజు కబడ్డీ ఆడించారు. వైసిపి నాయకులు వెంపాటి సూరిబాబు, గద్దే బాబి పాల్గొన్నారు.

గోపాలపురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ

రాజమహేంద్రవరంలో బెలూన్లను వదులుతున్న ఎంపీ, కలెక్టర్ తదితరులు

అంబేద్కర్ విగ్రహం తరలింపుపై ఆగ్రహం

కమిషనర్ తీరుకు నిరసనగా దళిత సంఘాల ఆందోళన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం తరలింపుపై దళిత సంఘాలు భగ్గుమన్నాయి. మున్సిపల్ కమిషనర్ తీరును నిరసిస్తూ పార్టీలకతీతంగా ఐక్యమైన సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహం ఎదుట మంగళవారం రాత్రి ఆందోళన దిగారు. సుందరీకరణ పేరుతో అంబేద్కర్ విగ్రహం తరలింపునకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దినేష్‌కుమార్ సిద్ధపడ్డారు. విగ్రహం తరలింపునకు రంగం సిద్ధం చేశారు. కార్పొరేషన్ సిబ్బందితో రాత్రికి రాత్రే తరలించేందుకు గ్రీన్ బరకాలతో విగ్రహం చుట్టూ పరదా ఏర్పాటు చేశారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పార్టీల కతీతంగా అక్కడకి చేరుకుని ఆందోళనకు దిగారు. గ్రీన్ పరదాను తొలగించి కమిషనర్ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ మున్సిపల్ ఆఫీసు ఎదుట ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహ చరిత్రను గుర్తు చేశారు. ఆధునికీకరణ పేరుతో విగ్రహం తొలగింప సరికాదన్నారు. మరో సారి చర్చలు జరుపిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని చెప్పిన కమిషనర్ పూర్తి భిన్నంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తరలింపు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి ఎస్‌సి విభాగం నాయకులు కాశీ నవీన్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం తరలింపునకు చర్యలు చేపడితే ఊరుకోబోమన్నారు. అసరమైతే నిరసన దీక్షలు చేపట్టడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. దళిత సంఘం నాయకులు అజ్జరపు వాసు మాట్లాడుతూ దళితుల మనోభావాలు దెబ్బతినేలా మున్సిపల్ కమిషనర్ వ్యహరిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రాత్రికి రాత్రి విగ్రహం తొలగింపునకు చర్యలు చేపట్టడం మూర్ఖత్వానికి నిదర్శనమని తక్షణమే తరలింపు నిర్ణయాన్ని విరమించుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జువ్వల రాంబాబు

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

ఘనంగా జగన్నాథరావు జయంతి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో మేయర్‌గా పని చేసిన స్వాతంత్ర సమరయోధుడు యర్రా జగన్నాథరావుకు యానాంలో అధికారులు నాయకులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫెర్రీ రోడ్డులో ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి, ఎస్‌పి రఘునాయిగన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి రామకృష్ణ, సుబ్బారాయుడు, మద్దింశెట్టి జీయన్న, కెఎల్‌వి.ప్రసాద్, చెక్కల అరుణ్ కుమార్, సీతారామరాజు, ముత్యాల బోస్ పాల్గొన్నారు.

బూటకపు ప్రకటనలు కావు

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి, జనసేన కూటమి మేనిఫెస్టోలో ప్రకటలన్నీ బూటకమే అంటూ ప్రచారం చేస్తున్నారని, బూటకపు హామీలైతే అవే పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేసేందుకు ఎందుకు సన్నద్ధమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం కల్పించేందుకు సాధ్యాసాధ్యాలపై ఆర్‌టిసి యాజమాన్యంతో ముఖ్యమంత్రి జగన్, వైసిపి ప్రజా ప్రతినిధులు చర్చలు జరిపిన నేపథ్యంలో రాజమహేంద్రవం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకొస్తే ప్రతి మహిళకూ ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం కల్పించాలని మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. దీనిపై హేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రి జగన్, వైసిపి ప్రజాప్రతినిధులు ఆర్‌టిసి అధికారులతో సమీక్ష చేసి వచ్చే పండుగ నుంచి మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం కల్పనపై సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిపారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇచ్చేందుకు టిడిపి, జనసేన కూటమి నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే ఒక్కో విద్యార్థికి రూ.15వేలు ఇవ్వనుందని తమ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. తాము ప్రకటించినవి బూటకపు ప్రకటనలు అయితే ఇవే పథకాలను అమలు చేసేందుకు వైసిపి ప్రభుత్వం ఎందుకు ప్రశ్నిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం ఏమీ లేదన్నారు. ప్రజలకు ఒక్క రూపాయి ఇచ్చి దొడ్డిదారిన రూ.100 లాగేస్తున్నారని విమర్శించారు. 2024లో వైసిపిని ఇంటికి పంపేందకు ప్రజలు సిద్ధపడుతున్నారన్నారు.

రాజమహేంద్రవరం నగరంలో బ్యూటిఫికేషన్, అభివృద్ధి అంటే ఒక్కటేనన్న భావనలో ఇక్కడ వైసిపి ప్రజాప్రతినిధి ఉన్నారని విమర్శించారు. నగరంలో చేస్తున్న పనులన్నీ నగర పాలక సంస్థకు చెందిన సాధారణ నిధులతో చేసినవేనని తెలిపారు. నగరంలో చేపట్టిన అనాలోచిత పనుల వల్ల చిన్న పాటి వర్షానికే దేవీచౌక్ ప్రాంతం మునుగుతోందన్నారు. వైసిపి ప్రజా ప్రతినిధి ఫ్లెక్సీల ప్రచారం పిచ్చితో ప్రజలు ఇబ్బందులకు గురవుతన్నారన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్‌ను మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ మంజూరు చేయించగా, ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న నితిన్ గడ్కారీ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ శిలాఫలకాన్ని పక్కకు తోసేసి మరలా వంతెన ఏదో కొత్తగా మంజూరు చేయించినట్టు బిల్డప్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణం నాలుగున్నరేళ్లు జాప్యం అయ్యేందుకు ప్రభుత్వం అసమర్థతతే కారణమన్నారు.

వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరండిసెంబర్

వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాలతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం అనే అంశంపై చర్చా గోష్టి జరిగింది. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడారు. భారతదేశంలో విభిన్న భాషలు మతాలు జాతులు కులాలు ఉప కులాలు ఉన్నాయన్నారు. అటువంటి దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూనీ చేస్తున్నారన్నారన్నారు. పాలకులు స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారన్నారు పాలనలోకి మతం వస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని 1950లోనే అంబేద్కర్ చెప్పారన్నారు. ఆ సమయంలో ఆర్‌ఎస్ఎస్ రాజ్యాంగ ప్రతులను తగలబెట్టిందన్నారు. అటువంటి శక్తులు నేడు అధికారంలో ఉండడం దురదృష్టకరమన్నారు. మరో సారి మోడీ అధికారంలోకొస్తే అరాచకం పేట్రేగిపోతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రాథమిక హక్కులు, మానవ హక్కులు అమలు కావట్లేదన్నారు. ప్రశ్నించే వ్యక్తులను అణిచివేయడంలో ముఖ్యమంత్రి అగ్రభాగాన నిలబడ్డారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించే నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఉద్యమాలకు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేస్తున్నారన్నారు. తెలంగాణలో కెసిఆర్ నియంతృత్వ పోకడలకు ప్రజలు బుద్ధి చెప్పారని, ఇక్కడ కూడా జగన్‌ను సాగనంపాలన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చర్చాగోష్టిలో మాట్లాడుతున్న వనజ

కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు

ప్రజాశక్తి-గోకవరం

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకూ తప్పకుండా గుర్తింపు ఉంటుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతులు నెహ్రూ అన్నారు. మంగళవారం గోకవరంలో టిడిపి కార్యాలయం వద్ద టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ కొంగరపు రాజుకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ పాల్గొని మాట్లాడారు. గోకవరం మండలంలో మీడియా కో-ఆర్డినేటర్ రాజు పార్టీకి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్తు లో రాజుకు మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం రాజును ఆయన సన్మానించారు. రాజు మాట్లాడుతూ గోకవరం మండలం తరుపున మీడియా కోఆర్డినేటర్ గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తనను ప్రోత్సహిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజును సత్కరిస్తున్న జ్యోతుల నెహ్రూ

రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

రంగా వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేశారు. కడియంలో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు ఈ సందర్భంగా రంగా మిత్రమండలి నాయకులు ఆదిమూలం సాయిబాబా, తాడాల చక్రవర్తి, కళ్యాణం సూరిబాబు, తోట ప్రసాద్, సాపిరెడ్డి కామేష్ తదితరులు మాట్లాడారు. అనంతరం వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. **తాళ్లపూడి** మండలం పెద్దేవంలో కాపు సంఘం నాయకులు నామన చినబూరయ్య ఆధ్వర్యంలో రంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం మండల నామా సూర్యప్రకాశరావు, జిల్లా నాయకులు తోట రామకృష్ణ, ఎం.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లిలో** జనసేన ఆధ్వర్యంలో రంగా వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు హాజరయ్యారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణేష్, కంబాల సత్తిబాబు, జన సైనికులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** తణుకు కాపు సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ ఉమ్మడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చివటంలో రంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంటిన చినవెంకన్న, అబ్బిన శివ, కూనపరెడ్డి పాండురంగ, చౌదరి స్వామి, కూనపరెడ్డి అంజి, అడప సత్యనారాయణ పాల్గొన్నారు

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 406/2012

Between:

1. శ్రీ ముత్తంగి బుచ్చిరామయ్య & 5గురు -వాద్దు

మరియు

1. శ్రీమతి పెరుగు పార్వతి (డైడ్)
2. శ్రీ పెరుగు పోతురాజు

& 18 మంది ఇతరులు -ప్రతివాద్దు

(ప్రతివాద్దు 17 టు 20 లను ఐ. నెం. 518/2019 నందు ఇచ్చిన ఆర్డరు ప్రకారం ఈ దావా నందు 1వ ప్రతివాది వారసులుగా చేర్చడమైనది)

టు:

20వ ప్రతివాది: శ్రీమతి గండ్రోతు రత్నం, తండ్రి: లేటు గండ్రోతు వెంకట్రావు, నివాసం: జేగురుపాడు గ్రామం, కడియం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావాను వాదులు, ప్రతివాదులపై పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ దావాను దాఖలు చేసినందున సదరు దావాలో 20వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది. 28-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 28-12-2023

కె.యస్.యస్.వి.జి.వి.ఆర్.మూర్తి

స్థళం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు

తేది:20-12-23 సెల్: 9848616333

సెయింట్ ఫాల్స్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం సెయింట్ ఫాల్స్ లూథరన్ పేరిష్-1 దేవాలయంలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలుత ఉప్పరగూడెంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ ముప్పిడి రాజీవ్‌గాంధీ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. వృద్ధులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు అందించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. వివిధ సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రత్న భాస్కర్‌రావు, జానపాటి ఝాన్సీబాబు, కడిమి ఏసుదాసు, దున్నా రాజబాబు, మహేష్, కిషోర్, కరుణాకర్, సోమేశ్వరరావు, ప్రభాకర్, వెంకట్రావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అర్చక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాంబాబు మృతి

ప్రజాశక్తి-కడియం

జిల్లా అర్చక సమాఖ్య కో-ఆర్డినేటర్, వేమగిరి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం రాంబాబు(58) సోమవారం రాత్రి కడియంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. అర్చక నాయకునిగా దేవాదాయ శాఖలో మంచి గుర్తింపు ఉన్న రాంబాబు గతంలో కొన్నేళ్లు పలు కళాశాలల్లో తెలుగు అధ్యాపకునిగా పనిచేశారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

ఆదుకోవడంలోనే ఆనందం

తాళ్లపూడి : ప్రతి వ్యక్తి తనకున్న దానిలో కొంత ధనాన్ని వెచ్చించి నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవాలని, ఇటువంటి సేవలో చెప్పలేని ఆనందం కలుగుతుందని తహాశీల్దార్ కార్యాలయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం జోడాల పుట్టిన రోజు సందర్భంగా ప్రక్కిలంకలో 30 మంది పేదలు, వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోడాలతో పాటూ ఆయన తల్లి వరలక్ష్మి, భార్య రమాదేవి, కుమారుడు అంజన్ రుచీర్ పాల్గొన్నారు.

5వేల మందికి అన్నదానం

తాళ్లపూడి : సుబ్రహ్మణ్యేశ్వర షష్టి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మండలంలోని అన్నదేవరపేటలో మంగళవారం 5వేల మందికి అన్నదానం చేశారు. కొఠారు వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మైన గంగరాజు తదితరులు పర్యవేక్షించారు. స్థానికులతో పాటూ చుట్టుపక్కల గ్రామాల వారు హాజరయ్యారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కొవ్వూరు పట్టణంకు చెందిన **వెల్లా రామారావు** గారి భార్య **కృష్ణవేణి** అను నాకు మంగళగిరి సబ్‌డివిజన్ తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామం తాలూకు 12వ బ్లాకు సమీప డోరునెంబరు 12-462 నందు 242.5 చ॥గ॥ఖాళీ ఇంటి స్థలం కలదు. ఈ ఖాళీస్థలం మంగళగిరి సబ్‌రిజస్ట్రారు కార్యాలయంలో నెంబరు **3948/2005 Dt.28-4-2005** లో నా పేరునా రిజిష్టరు కాబడియున్నది. ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు ది.**23-12-2023** తేదీన జిరాక్స్ నిమిత్తం కొవ్వూరులో గల మెయిన్ బజారుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికిన వారు యీ క్రింది చిరునామాకు సమాచారం అందించగలరు.

వెల్లా కృష్ణవేణి, W/o.రామారావు
డోరునెం.4-6-1/1, వెంకటేశ్వరస్వామి గుడి వీధి,
కొవ్వూరు, తూ.గో.జిల్లా. సెల్: 9642634799